వర్షపు నీటితో బురదమయమైన రోడ్డు

రోడ్డేస్తమన్నరు.. నడవకుండా చేసిండ్రు

- అధ్వాన్నంగా మారిన ఉప్పట్ల-నాగారం రహదారి

మంథని రూరల్, ఆగస్టు29: మండలంలోని ఉప్పట్ల–నాగారం ప్రధాన రహదారి పరిస్థితి దారుణంగా ఉంది. రోడ్డేస్తామని చెప్పి.. ఉన్న రోడ్డును నాశనం చేయడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండలంలోని ఉప్పట్ల–నాగారం వెళ్లే రహదారి పూర్తిగా బురదమయంగా మారింది. ఉప్పట్ల–నాగారం గ్రామాలను కలుపుతు సుమారుగా నాలుగున్నర కిలోమీటర్ల మేర దారి ఉంది. దీనిని గత మార్చిలో ఉపాధి హామీ పథకం ద్వారా మెటల్ రోడ్డుగా మార్చేందుకు సుమారుగా రూ. 1.70 కోట్లు మంజూరయ్యాయి. ఈ క్రమంలో రహదారిని మెటల్‌గా మార్చేందుకు కాంట్రాక్టర్ రోడ్డు పక్కన ఉన్న మట్టిని దారి పై పోయడంతో పాటుగా ట్రాక్టర్ల ద్వారా మట్టిని తెప్పించి రోడ్డు పై పోశాడు. ఆ తర్వాత పనులు నిలిచిపోవడం, వర్షాలు కుసి రోడ్డు కొట్టుకుపోవడంతో కొట్టడంతో మొత్తం బురదమయంగా మారింది. అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితికి చేరింది. ఈ దారి గుండా పంట పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ పంట పొలాలకు ఎరువుల బస్తాలను తీసుకెల్లాంటే నానా కష్టాలు పడాల్సి వస్తుందని రైతులతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎంత వర్షం కురిసినా ఎడ్ల బండ ద్వారా బస్తాలు తరలించామని, ఇప్పుడు కాలినడకన కూడా వెళ్లలేని పరిస్థితి దాపురించిదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రహదారి కష్టాలు తీర్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

బాలల సంరక్షణకు చర్యలు

పెద్దపల్లి, ఆగస్టు29: జిల్లాలో బాలల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మిషన్ వాత్సల్య కార్యక్రమం అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి కలెక్టర్ మహిళా, శిశు, దివ్యాంగ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని వివిధ సీసీఐలలో ఆరో తరగతి చదువుతున్న పిల్లలందరినీ ఎంపిక చేసి రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్ ఇప్పించాలని ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక దత్తతలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, బాలలపై జరిగే లైంగిక దాడులను నివారించేందుకు సంబంధిత వ్యవస్థలతో సమన్వయం చేసుకుని పని చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారికమలాకర్, మిషన్ వాత్సల్య స్కీమ్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపకల్పనకు పటిష్ట చర్యలు

పెద్దపల్లి, ఆగస్టు 29: పంచాయతీ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సీ పార్థసారథి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి పంచాయతీ

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడారు. జిల్లాలోని పంచాయతీల్లో వార్డుల వారీగా 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తూ ఫొటోతో కూడిన ఓటరు జాబితా రూపొందించాలన్నారు. జీపీ ఎన్నికల నిర్వహణకు గ్రామంలోని వార్డుల వారీగా అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, బ్యాలెట్ బాక్స్‌లను తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు చేయించాలన్నారు.మొదటి దశ బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని గుర్తించి వారి వివరాలతో పాటు అవసరమైన శిక్షణ అందించేందుకు వీలుగా ప్రతి జిల్లా నుంచి 10 మంది రిసోర్స్ పర్సన్లను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి ట్రైనింగ్‌కు పంపాలన్నారు. వీసీలో

కలెక్టర్ కోయ శ్రీహర్ష

డీపీవో ఆశాలత, ఆర్డీవోలు బీ గంగయ్య, వీ హనుమా నాయక్, అధికారులు పాల్గొన్నారు.

రేపు ల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన

ఈనెల 31న రామగుండంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి 9.45 గంటలకు రామగుండంలో ఏర్పాటు చేసే హెలిప్యాడ్‌కు చేరుకుంటారని తెలిపారు. ఉదయం 10 నుంచి 10 .30 నిమిషాల వరకు టీఎస్ జెన్‌కో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ సైట్ సందర్శిస్తారని తెలిపారు.10:30 నుంచి 10:45 వరకు గోదావరిఖని లోని స్కిల్ సెంటర్ సెక్టార్ –2 ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 10.45 నుంచి 11.30 వరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని వెల్లడించారు. 11:30 నుంచి 12:30 వరకు సింగరేణి ఆర్జీ –1లోని మేడిపల్లి మినీ ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ సందర్శిస్తారని , మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 వరకు ఇల్లెందు అతిథి గృహంలో లంచ్ ఉంటుందని, అనంతరం డిప్యూటీ సీఎం మంచిర్యాల జిల్లా పర్యటనకు బయలుదేరుతారని వివరించారు. జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.

పశుగణన పకడ్బందీగా చేపట్టాలి

పోస్టర్లు విడుదల చేస్తున్న అధికారులు

పెద్దపల్లి, ఆగస్టు 29: జిల్లాలో పశు గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ సూచించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అఖిల భారత పశుగణనకు సంబంధించిన వాల్ పోస్టర్, కర పత్రాలను గురువరం విడుదల చేశారు. వచ్చే నెల 1 నుంచి డిసెంబర్ 31 వరకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగణన నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బీ శంకర్,జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, డీఆర్డీవో రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

పిల్లల కదలికలను గమనించాలి

మాట్లాడుతున్న ఏసీపీ రమేశ్

రామగిరి, ఆగస్టు 29: పిల్లలను చదివించడంతో పాటు వారి కదలికలను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, జగిత్యాల జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ తల్లిదండ్రులకు సూచించారు. కళాశాలలో చేరిన నూతన విద్యార్థులకు గురువారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు సలహాలు, సూచనలు చేశారు. తల్లిదండ్రులు కేవలం ఫీజులు చెల్లించి తమ బాధ్యత తీరిందనుకుంటున్నారని, పిల్లల కదలికలను పట్టించుకోవడం లేదన్నారు. చెడు అలవాట్లకు పిల్లలను దూరంగా పెంచాలన్నారు. కార్యక్రమంలో డీఈఈ సతీశ్, సూపరింటెండెంట్ రవికుమార్, లైబ్రరీ ఇన్‌చార్జి రమణ, పరిపాలన అధికారి సుతుక్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో షీటీమ్ అవగాహన

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 29: గోదావరిఖని మెడికల్ కళాశాలలో గురువారం షీటీమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. షీటీమ్ ఇన్‌చార్జి, ఏఎస్ఐ మల్లన్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, విద్యార్థినులు ఎవరైనా వేధింపులకు గురి చేస్తే భయపడవద్దని, 6303923700కు కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ భూమేశ్, షీటీమ్ సిబ్బంది స్నేహలత, ఉపాధ్యాయులు ఉన్నారు.

బేస్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు

కోల్‌సిటీ, ఆగస్టు 29: సెప్టెంబర్ 1న గోదావరిఖని ప్రభుత్వ పీజీ, డిగ్రీ కళాశాల ఆవరణలో బేస్ బాల్ జిల్లా స్థాయి జట్టు ఎంపిక పోటీలు ఉంటాయని అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన వాసు తెలిపారు. సెప్టెంబర్ 13, 14, 15 తేదీల్లో నిర్మల్ జిల్లాలో రాష్ట్ర స్థాయి బాల, బాలికల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు సెల్ 8919885111లో సంప్రదించాలని సూచించారు.

రోడ్డు స్థలాలను ఆక్రమించుకుంటే చర్యలు

ఆక్రమణలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 29: పట్టణంలోని రాజీవ్ రహదారికి ఇరువైపులా రోడ్డు స్థలాలు ఆక్రమించుకొని వాహనాలు పార్కింగ్ చేసినా, బోర్డులు, పందిర్లు వేసినా చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బర్ల అనిల్‌కుమార్ ఆదేశించారు. పట్టణంలోని రాజీవ్ రహదారి, అమర్‌నగర్, క్రిస్టియన్ కాలనీ, హనుమాన్ నగర్‌లో ట్రాఫిక్ పోలీసులు గురువారం తనిఖీలు నిర్వహించి. రోడ్లపై ఆక్రమణలను వెంటనే ఖాళీ చేయాలని సూచించారు. ఇక్కడ ట్రాఫిక్ ఎస్ఐ , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు థర్మల్ విద్యుత్ ప్లాంట్‌కు డిప్యూటీ సీఎం

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 29: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రామగుండంలోని 62.5మెగావాట్ల బీ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఈ నెల 31న సందర్శించనున్నారు. ఈ విద్యుత్ కేంద్రంలో ఇటీవల ఉత్పత్తి నిలిచిపోగా కొత్తగా 800మెగావాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటు దిశగా డిప్యూటీ సీఎం ప్లాంటును సందర్శించనున్నారు. గురువారం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ గురువారం సమావేశమైంది. ప్లాంటు ఉద్యోగులు, కార్మికులు విజయవంతం డిప్యూటీ సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ జేఏసీ కన్వీనర్ ఎలక్ట్రికల్ డీఈ దాసరి శంకరయ్య, నాయకులు ఎండీ సలీం, అబ్దుల్ నజ్మీ, జహంగీర్ అహ్మద్, అబ్దుల్ తఖీ, జీ నర్సింహాలు, రాములు, సలీంపాషా, టీ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

కమిషనరేట్‌లో హెలీప్యాడ్ స్థలం పరిశీలన

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 29: డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క పర్యటన నేపథ్యంలో రామగుండం పోలీసు కమిషనరేట్‌లోని హెలీప్యాడ్ స్థలాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ గురువారం పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఇక్కడ రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, గోదావరిఖని ఏసీపీ రమేశ్, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి, ఆర్ఐ వినోద్ ఉన్నారు.

కొనసాగుతున్న క్రీడాపోటీలు

సుల్తానాబాద్, ఆగస్టు 29 : మండల స్థాయి పాఠశాల క్రీడోత్సవాలు కొనసాగుతున్నాయి. బాలుర విభాగంలో అండర్–14, 17 విబాగాల్లో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి జోన్‌స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. శుక్రవారం అథ్లెటిక్స్ పోటీలను బాలబాలికలకు సెయింట్ మేరీస్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ ప్రణయ్ తెలిపారు.

జూలపల్లి, ఆగస్టు 29 : జూలపల్లిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వచ్చే నెల 3, 4 తేదీల్లో ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడా ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో కవిత వెల్లడించారు. అండర్–14, అండర్–17 విభాగాల్లో బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు వేర్వేరుగా ఏర్పాటు ఉంటాయని వివరించారు. మండలస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు డివిజన్‌స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

సుల్తానాబాద్, ఆగస్టు 29 : క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని లయన్స్ క్లబ్ ప్రతినిధులు వల్స నీలయ్య, మాటేటి శ్రీనివాస్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని సెయింట్ మేరీస్ స్కూల్‌లో గురువారం 30 మంది వ్యాయామ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఫాదర్ షోరెడ్డి, పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి, రాయల్ల నవీన్, పూసాల రామకృష్ణ, పల్ల అనిల్‌కుమార్, తూర్పాటి భార్గవ్‌కృష్ణ, ఆడెపు సదానందం, దాసరి ప్రసాద్, నాగమల్ల ప్రశాంత్, చకిలం వెంకటేశ్వర్లు, పీఈటీలు డీ ప్రసాద్, ప్రణయ్, సంధ్య, సరోజ, శ్రీవాణి, ఆసియా, వెంకటలక్ష్మి, మధుకర్, సంపత్, సత్యం, అజ్జు, ఇక్బాల్, శివ, సతీశ్ పాల్గొన్నారు.

సాయిమణికంఠలో క్రీడా పోటీలు

ధర్మారం,ఆగస్టు29:జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్‌లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు కరస్పాండెంట్ జైన

ధర్మారం : బహుమతులు అందజేస్తున్న సాయిమణికంఠ స్కూల్ నిర్వాహకులు

సురేశ్ కుమార్,ఎండీ జైన రమాదేవి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 2-3 రన్ పోటీలు

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ధర్మారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 2కే రన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్ శెట్టి ప్రారంభించారు.2 కిలో మీటర్ల దూరం పరుగు పందెం నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహం పోటీలఓ పాల్గొన్నారు. విజేతలు, పీఈటీలను క్లబ్ తరపున సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

జూలపల్లి, ఆగస్టు 29 : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జూలపల్లిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో క్రీడాపోటీలు పోటీలు ఏర్పాటు చేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఇక్కడ హెచ్ఎం సరస్వతి, పీడీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసుల విచారణ త్వరగా పూర్తి చేయాలి

డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేస్తున్న పోలీసులు

- నేర సమీక్ష సమావేశంలో రామగుండం సీపీ శ్రీనివాస్

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 29: కమిషరేట్ పరిధిలో నమోదైన కేసుల విచారణ త్వరగా పూర్తి చేయాలని రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ సూచించారు. రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలోని పోలీసు ఉన్నతాధికారులతో సీపీ ఎం శ్రీనివాస్ గురువారం నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన విచారణ పూర్తి చేసిన కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. గంజాయి రవాణా, విక్రయించే వారిపై కేసుల నమోదు, పీడీ యాక్ట్ అమలు చేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్‌లో బాధితులు కోల్పోయిన డబ్బును త్వరగా రీఫండ్ అయ్యేలా చూడాలన్నారు. ప్రజల ఆపదలో ఉపయోగించే డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే నిర్ణీత సమయంలో స్పందించాలన్నా రు. పోలీస్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఆవశ్యకత పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సూచనలు చేశారు. ఇక్కడ మంచిర్యాల డీసీపీ భాస్కర్, అడిషనల్ డీసీపీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ బుద్ధె స్వామి, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు, మంచిర్యాల సబ్ డివిజన్ సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

సెప్టెంబర్ 3 నుంచి స్పెషల్ డ్రైవ్

వాహనాలకు ప్రభుత్వం నిర్దేశించిన నంబర్ ప్లేట్స్ లేకుంటే చర్యలు తీసుకునేందుకు సెప్టెంబర్ 3 నుంచి రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టనున్నట్లు రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అనధికారిక వాహనాలకు ప్రెస్, ఆర్మీ, పోలీసు, ఇతర స్టిక్కర్లు ఉన్నా, నంబర్ ప్లేట్స్ సరిగాలేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్‌తో జరిమానాలు విధించడంతో పాటు సీజ్ చేస్తామని సీపీ పేర్కొన్నారు. కొందరు ప్రెస్, ఆర్మీ, పోలీసు విభాగాల్లో చేయకున్నా వాహనాలపై స్టిక్కర్లు వేసుకొని తిరుగుతున్నారని, వారు వెంటనే తొలగించుకోవాలన్నారు. లేకపోతే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఖనిలో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు

పట్టణంలోని బాపూజీనగర్‌లో గురువారం పోలీసులు నిర్బంధ తనిఖీలు చేపట్టారు. మొదటిసారిగా నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు జరిపారు. కాలనీలో వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుంచి వలస వచ్చి అద్దె ఇంట్లో ఉంటూ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. మత్తు పదార్థాలు, పేలుడు పదార్థాలపై సూపర్ డాగ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. మత్తు పదార్థాల రావాణా చేసిన, విక్రయించినా చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న గణపతి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందని, స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో కాలనీ నిఘా ఉంటుందని సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు.ఇక్కడ 60మంది వరకు స్థానిక పోలీసులు, సాయుధ పోలీసులతో పాటు 20మంది ప్రత్యేక పోలీసులు, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు భూమేశ్, రమేశ్, శ్రీనివాస్, రామగుండం ఎస్ఐ సమ్మయ్య, టూటౌన్ ఎస్ఐలు ఎస్‌కే ఫరీద్, హమ్మదుల్లా ఉన్నారు.

వైభవంగా సామూహిక లక్ష బిల్వార్చన

పూజల్లో పాల్గొన్న భక్తులు

ఓదెల, ఆగస్టు 29: ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం సామూహిక లక్ష బిల్వార్చనను వైభవంగా జరిపారు. మాస శివరాత్రి సందర్భంగా స్వామి వారికి సామూహిక లక్ష బిల్వార్చన జరిపినట్లు తెలిపారు. అమ్మ వారికి కుంకుమార్చన, బిల్వపత్రి, బిందె తీర్థం, శివ పుణ్యాహవచనం,తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చారు. లక్ష బిల్వార్చనలో 200కి పైగా దంపతులు పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు భక్తులకు సౌకర్యాలను కల్పించారు. వేదపండితులు దూపం వీరభద్రయ్య, మఠం భద్రయ్య, పంచాక్షరి, భవానీప్రసాద్, అభిషేక్ తదితరులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. డైరెక్టర్లు మొండయ్యగౌడ్, బత్తుల రమేశ్, మ్యాడగోని శ్రీకాంత్, రాపర్తి మల్లేశ్, కర్రె కుమారస్వామి, చింతం మొగిలి, వెంకటస్వామి, దాసరి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్ముబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

CHANGE OF NAME

★Paspunuri Hanmandlu, S/o. Paspunuri Bhoomaiah H.No. 2-4-11, Gambhiraopet proper & mandal Rajanna Sircilla my Name was changed as Pasupunuri Hanmandlu S/o Pasupunuri Bhumaiah.
NTK-325543

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

బాధిత కుటుంబాలకు పరామర్శ

ధర్మారం,ఆగస్టు29: బొమ్మారెడ్డిపల్లికి చెందిన సూరమల్ల శ్రీనివాస్,పార్నంది సంపత్ ఇటీవల గుండె పోటుతో చనిపోయారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం గ్రామానికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. ఇక్కడ ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోగాల తిరుపతి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహం ఉన్నారు.

పాముకాటుతో ఆవు మృతి

ఓదెల, ఆగస్టు 29: గుండ్లపల్లి అనుబంధ గ్రామమైన కీచులాటపల్లి గ్రామంలో పాముకాటుకు ఆవు మృతి చెందింది. ఇంటి సమీపంలో ఆరుబయట ఆవును కట్టేసి పడుకోగా గురువారం తెల్లవారుజామున ఆవు మృతి చెందినట్లు బాధిత రైతు కొట్టె ప్రభాకర్ తెలిపారు. రాత్రి సమయంలో పాము కుట్టడం వలన ఆవు నోటి వెంట నురుగులు వచ్చి మృతి చెంది ఉన్నట్లు చెప్పారు. పాలు ఇచ్చే ఆవు మృతి చెందడంతో రైతు దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆలయానికి విరాళం

రామగిరి, ఆగస్టు 29: సెంటినరీ కాలనీ శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్‌లోని మైసమ్మ దేవాలయానికి రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు రూ. 5016 లు విరాళం అందించారు. ఆలయ 8వ వార్షికోత్సవం గురువారం నిర్వహించారు. పూజారి శ్రీనివాస చార్యులు ప్రత్యేక హోమం చేశారు. గంట వెంకటరమణారెడ్డి, సురేష్, సదయ్య, అల్వాల తిరుపతి, అంజి, బత్తిని ఐలయ్య, వెంకన్న, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరిపై ఆర్ఎంపీల నిరసన

పెద్దపల్లి టౌన్ : ర్యాలీ తీస్తున్న ఆర్ఎంపీలు, పీఎంపీలు

ఫర్టిలైజర్ సిటీ : నినాదాలు చేస్తున్న ఆర్ఎంపీలు,పీఎంపీలు

పెద్దపల్లి టౌన్, ఆగస్టు29: రాష్ట్ర ప్రభుత్వం నకిలీ వైద్యుల పేరుతో ఆర్ఎంపీ, పీఎంపీల క్లినిక్‌లపై దాడులు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆర్ఎంపీలు, పీఎంపీల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వ్యవసాయ మార్కెట్ నుంచి కల